# వైద్య నారాయణం



ఆరోగ్య సమాచార స్రవంతి / చీఫ్ పేట్రన్ డా॥ పి. సింధూర / సంపుటి : 05 / సంచిక : 5 / డిసెంబర్ - 2017 / అసోసియేట్ ఎడిటర్ : సి.హెచ్. భాస్కర్ రెడ్డి / వెల : అమూల్యం

## వదలని అనారోగ్యం అయినా "మాతృత్వం"పై సడలని మమకారం

*- నారాయణ వైద్యురాలు డా॥ కలికి హైమావతి గారి ఘనత*



- నారాయణ వైద్యురాలి చికిత్సల ఫలితం
- ఫలించిన సుధ స్వప్నం
- ఒకే కాన్పులో ముగ్గురు శిశువుల జననం
- అరుదైన చికిత్సగా ప్రపంచ జర్నల్స్‌లో అగ్రస్థానం

"వృత్తిరీత్యా ఉపాధ్యాయురాలైన సుధ (30) అనే మహిళ వివాహానంతరం 3 సం॥ల వరకు సంతానలేమితో అనేక హాస్పిటల్స్ చుట్టూ తిరిగి బాధపడుతున్నది. ఆమె భర్త కూడా ఉపాధ్యాయుడు, ఆమె అత్తమామలు వారసులు లేరనే బాధతో దిగులు చెందడం, కుటుంబంలో మనశ్శాంతి లేకపోవడం వీటితో సుధ బాగా కలత చెందింది. అయితే సుధ తన సహచరుల సలహా మేరకు చివరి ప్రయత్నంగా నారాయణ హాస్పిటల్‌లోని గైనకాలజి విభాగంలోని ప్రొఫెసర్ కలికి హైమావతి గారిని 02/06/2014 న సంప్రదించింది."



డాక్టరు ఆమెకు అవసరమైన అన్ని పరీక్షలు నిర్వహించి, ఆమె గర్భాశయంలో ఫైబ్రాయిడ్ అనేటటు వంటి గడ్డ ఉన్నట్లుగా నిర్ధారించారు. సుధ గర్భం దాల్చకపోవడానికి ఈ గడ్డ కూడా కారణమని తెలియజేసి, క్లిష్టమైన ఆగడ్డను లాప్రొస్కోపి ద్వారా 12/06/2014 న ఆపరేషన్ నిర్వ హించి విజయవంతంగా తొలగిం చారు. ఈ ఆపరేషన్ తరువాత ఒక సంవత్సరం వరకు గర్భం దాల్చ కూడదని, ఆపరేషన్ చేయబడిన గర్భాశయము కాస్త దృఢపడాలని చెప్పి, ఆమెకు అవసరమైన మందులు, వైద్య సలహాలు సూచించి పంపారు. అయితే ఆ మహిళ ఇంట్లో పరిస్థితుల దృష్ట్యా ఆందోళన చెంది, ఆరు నెలలలోపునే గర్భం ధరించి తిరిగి ఆసుపత్రికి చేరింది. అపుడు డాక్టరు గారు ఆమెకు అల్ట్రాసౌండ్ తదితర పరీక్షలు నిర్వహించి ముగ్గురు శిశువులు గర్భంలో ఉన్నట్లుగా గుర్తించి ఆశ్చర్యపోయారు.

గర్భాశయంలోని గడ్డకు ఆపరేషన్ నిర్వహించిన ఆరు నెలలకే గర్భం ధరించడం వలన గర్భాశయం బలహీనంగా ఉండడం, అందులో మూడు పిండాలు ఉండటం వలన ఏ క్షణం లోనైనా గర్భస్రావం జరగ వచ్చును, బరువు తక్కువ పిల్లలు పుట్టవచ్చును, తల్లికి రక్తపోటు రావచ్చును, తల్లికి ఆహారం సరిపడక రక్తహీనత కూడా ఏర్పడవచ్చును, ఈ స్థితిలో ఉన్న బలహీనమైన గర్భాశయము చితికి పోవచ్చునని తెలిపారు. అందుకు సుధ తన ప్రాణం పోయినా ఫర్వాలేదని తన కటుంబానికి తను ఖచ్చితంగా వారసులను అందించాలని ఎలాగైనా కాపాడండని డాక్టరు గారిని కోరింది.

డాక్టరు హైమావతి గారు సుధ కేసుని ఒక సవాలుగా తీసుకుని తన పర్యవేక్షణలోనే ఉంచి చూడసాగారు. 5వ నెలలో సుధ విపరీతమైన నడుము నొప్పితో హాస్పిటల్‌కి రాగా మూడు పిండముల మూలంగా గర్భాశయ ద్వారము విచ్చుకొనుచున్నదని గమనించి గర్భస్రావము కాకుండా ద్వారమునకు కుట్టువేశారు. ఇంతటి క్లిష్టతరమైనటువంటి గర్భం ధరించిన మహిళను చాలా జాగ్రత్తగా 26వ వారం (ఆరున్నర నెల) నుండి ఆసుపత్రిలో అడ్మిట్ చేసుకుని ఆమెను ప్రత్యేక పర్యవేక్షణలో ఉంచారు. ముందుగా ఊహించినట్లుగానే తల్లికి రక్తపోటు, రక్తహీనత రావడం, గర్భాశయంలో ఉమ్మనీరు పర్యవేక్షణ, పిండముల ఎదుగుదల తదితర సమస్యలకు వైద్య చికిత్సలు అందిస్తూ, నారాయణ హాస్పిటల్‌లోని ఇతర స్పెషలిస్టుల సలహాలతో ప్రత్యేక చొరవ తీసుకుని ఆమెకు గర్భస్రావం జరగకుండా కాపాడారు. ఈ క్రమంలో ఆమెకు మూడు పిండముల తోపాటు ఉమ్మనీరు ఎక్కువగా ఉండి గర్భాశయము ఎక్కువ లావుగా ఏర్పడి తల్లికి ఊపిరి ఆడకుండా, గుండె దడ రావడం జరిగింది. ఆ సమయంలో ఆమెను అత్యవసరంగా 33వ వారం (09/09/2015) అనగా 8వ నెల పూర్తికాగానే

*తరువాయి... 5 పేజీలో*

## 'ధ్యానం' మెదడు వికాసానికి చక్కటి ప్రక్రియ

*అమెరికాలోని మహర్షి వేదిక్ యూనివర్శిటీ బృందం*



జాతీయ మెదడు ఆరోగ్య వారోత్సవం (డిసెంబర్ 18 నుండి 24 వరకు) సందర్భంగా నారాయణ అకాడమి ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో "ధ్యానము వలన మెదడు పనితీరు మరియు చక్కటి ఆరోగ్యం" అనే అంశం పై నారాయణ మెడికల్ కళాశాల ఆడిటోరియంలో అంతర్జాతీయ అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో న్యూజిలాండ్ దేశం నుండి ప్రొఫెసర్ వకాని గారు, ఆస్ట్రేలియా దేశం నుండి ప్రొఫెసర్ ముస్తాఫా గార్లు ప్రధాన వక్తలుగా పాల్గొన్నారు. న్యూజిలాండ్ దేశస్థుడైన ప్రొఫెసర్ వకాని ప్రసంగిస్తూ ఒత్తిడి లేని విజయం అనే శీర్షిక ధ్యానము యొక్క మెదడు పనితీరు గురించి వివరించారు. ప్రపంచ దేశాలలో ఒత్తిడి వలన అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తడమే కాకుండా మనిషి ఎన్నో విజయాలు అందుకోలేక పోతున్నాడని వివరించారు. ఆస్ట్రేలియా దేశస్థుడైన ప్రొఫెసర్ ముస్తాఫా మాట్లాడుతూ ధ్యానము వలన ఎంతో ఆరోగ్యవంతమైన జీవనము గడపవచ్చునని పరిశోధన లలో తేలిందని, ధ్యానము ద్వారా కేవలం మెదడు మాత్రమే కాకుండా దీర్ఘకాలిక వ్యాధులను కూడా అదుపులో పెట్టుకోవచ్చునని తెలియజేశారు. ఈ సందర్భంగా వారిరువురు వైద్యుల ద్వారా రోగుల కు ధ్యానము యొక్క విశిష్టతను ఎలా తెలియజేయాలి అనే అంశాలను సమావేశంలోని వైద్యులకు వివరించారు.




నారాయణ హాస్పిటల్ న్యూరాలజి విభాగాధిపతి డా॥ ఎన్.ఎస్.

*తరువాయి... 3 పేజీలో*

2వ పేజీలో... స్పందన కొత్త బలగం
3వ పేజీలో... పొత్తికడుపులో బాధించే నొప్పి...
4వ పేజీలో... చెవిలో పెరిగిన కండ తొలగింపు ప్రశ్నా - సమాధానం
5వ పేజీలో... మెదడులో కణిత తొలగింపు పాడైన అన్నవాహిక తొలగింపు
6వ పేజీలో... వైద్య ఆచార్య సంక్షిప్త సమాచారం



# బాధించే నొప్పి... శాస్త్రీయ అవగాహనే ముఖ్యమైన మెట్టు

తెలుసుకుందాం..!



డా॥ సి. రమామణి
గైనకాలజిస్ట్
నారాయణ హాస్పిటల్



డా॥ ఎస్. లావణ్య
గైనకాలజిస్ట్
నారాయణ హాస్పిటల్

ప్రతి స్త్రీ జీవితంలో ఎప్పుడోసారి పొత్తి కడుపులో నొప్పి సమస్యను ఎదుర్కొంటారు. కానీ 12-20% మందిలో ఇది వీడకుండా దీర్ఘకాలం వేధిస్తుంది. గైనకాలజిస్టులను సంప్రదించే స్త్రీలలో 10% మంది ఇటువంటి దీర్ఘకాలిక నొప్పితోనే వస్తున్నారంటే పై సమస్య ఎదుర్కొవారి సంఖ్య ఎక్కువనే చెప్పవచ్చు. ఈ నొప్పి తీవ్రత అర్ధం చేసుకోవచ్చు. కొంతమందికైతే రిపోర్టులన్నీ నార్మల్‌గా వున్నా నొప్పి మాత్రం బాధిస్తూనే ఉంటుంది.

సున్నితమైన పునరుత్పత్తి అవయవాలు ఉండే పొత్తికడుపు ప్రాంతంలో నొప్పి రావటమన్నది నవయవ్వనం నుంచి వృద్ధాప్యం వరకూ ఏ దశలోనైనా ఎదురవ్వచ్చు. నెలసరి నుంచి సంభోగం వరకూ ఏ సమయంలోనైనా బాధించొచ్చు. కొందరి విషయంలో ఇది దీర్ఘకాలికంగా తయారై మనశ్శాంతి లేకుండా చేయ్యచ్చు. కుటుంబ సంబంధాలన్నీ దెబ్బతియ్యవచ్చు. ప్రపంచ వ్యాప్తంగా స్త్రీలు ఎదుర్కొంటున్న పెద్ద సమస్య ఇది. అయినా అన్నిసార్లు దీనికి ఖచ్చితమైన కారణం కనుక్కోవడం అంత సులభమేం కాదు. అందుకే దీన్ని అర్ధం చేసుకునేదెలా? ఎదుర్కొనేదెలా? ఏమిటి దీనికి పరిష్కారం ?

పొత్తికడుపులో నొప్పి ఉధృతంగా వస్తే ఆ నొప్పికి కారణాలు చాలా వరకూ స్పష్టంగానే తెలుస్తుంటాయి. వాటికి వెంటనే చికిత్స చెయ్యటం సాధ్యపడుతుంది. కానీ చాలా మందికి ఈ నొప్పి దీర్ఘకాలికంగా వేధిస్తుంటుంది. కొందరికి నొప్పి రోజంతా బాధిస్తుంటే మరికొందరికి తరచుగా అప్పుడప్పుడు వచ్చి పోతుంటుంది. అందుకే పొత్తికడుపులో నొప్పితో బాధితులు వచ్చినపుడు వైద్యులు ఈ నొప్పికి కారణం ఏమై ఉండవచ్చు అనేది అర్ధం చేసుకునేందుకు లోతుగా అన్వేషించే ప్రయత్నం చేస్తుంటారు.

## చెప్పలేని బాధ

గర్భాశయం, అండాశయాలు, ఫలోపియన్ ట్యూబులు, ఇలా స్త్రీ పునరుత్పత్తి అవయవాలన్నీ పొత్తి కడుపులోనే ఉంటాయి. గర్భాశయ ముఖద్వారం, యోని, ఈ అవయవాలకు అనుసంధానంగా ఉంటాయి. వీటిలో తలెత్తే చాలా సమస్యల్లో కనబడే ప్రధాన లక్షణం నొప్పి. కాబట్టి ఈ నొప్పి అందరికీ ఒకే తీరులో ఉండాలని లేదు. కొందరు ఈ నొప్పి ఖచ్చితంగా ఏ ప్రాంతం నుంచి వస్తుందో చెప్పగలుగుతారు గానీ మరికొంత మందికి అసలా నొప్పి ఏమిటో, ఎక్కడి నుంచి వస్తుందో కూడా చెప్పలేకపోతుంటారు. అది బొడ్డు కింద నుంచా, యోని నుంచా, యోనికి మలద్వారానికి మధ్య ప్రాంతం నుంచా ఇలా ఎక్కడి ఉంచి వస్తుందో చెప్పటం కూడా కష్టమవుతుంటుంది. కొందరైతే అసలది నొప్పో లేక ఏదైనా అసౌకర్యమో కూడా చెప్పలేని స్థితిలో ఉంటారు. ఏదో ఇబ్బందికరమైన బాధ. చాలా అసౌకర్యంగా ఉంటుంది కానీ అది ఏమిటో, ఎక్కడి నుంచి వస్తోందో చెప్పటం కష్టం. అందుకే వైద్యులు ఈ నొప్పిని అర్ధం చేసుకునేందుకు దీనికి మూలాలు ఎక్కడున్నాయో గుర్తించేందుకు బాధితులను ఎన్నో ప్రశ్నలు అడుగుతుంటారు.

## దారి చూపే సమాచారం :

ప్రధానంగా నొప్పి ఎక్కడ, ఎప్పుడు, లేదా ఎప్పటి నుంచి వస్తుంది? ఏ సమయంలో మొదలైంది, తర్వాత పెరుగుతోందా లేక అలాగే ఉండిపోయిందా? లేక దానికి నెలసరితో ఏదైనా సంబంధం ఉన్నట్టుగా అనిపిస్తోందా? నెలసరి ముందుగానీ, తర్వాత గానీ వస్తోందా లేక నెలసరి వెళ్లిన తర్వాత ఏదైనా ప్రత్యేకమైన రోజుల్లో వస్తోందా? నొప్పితోపాటు స్రావాల వంటివీ అవుతున్నాయా, మూత్ర విసర్జనలోగానీ, మల విసర్జనలో గానీ సమస్యలున్నాయా, నొప్పి ఎలా వస్తోంది. ఏంచేస్తే తగ్గుతుంది, దానివల్ల రోజూవారి పనులు చేసుకోగలుగుతున్నారా లేదా పడుకుంటే తగ్గిపోతుందా ఇలా వైద్యులు రకరకాలుగా నొప్పికి సంబంధించిన వివరాలు సేకరించేందుకు ప్రయత్నిస్తారు. దీనిని బట్టి ఆ నొప్పి ఏదైనా శారీరక సమస్య కారణంగా, లోపలి అవయవాల్లో వస్తున్న తేడాల కారణంగా వస్తోందా ? లేక ఏదైనా తీవ్రమైన మానసిక సమస్యల వల్ల తలెత్తిందా, అన్నది గ్రహించే ప్రయత్నం చేస్తారు. దాన్ని ఖచ్చితంగా నిర్ధారించుకునేందుకు పరీక్షలు ఉపయోగపడుతాయి.

## నొప్పికి మూలాలు :

సాధారణంగా పొత్తికడుపులో నొప్పి అన్నది నెలసరి సమస్యలతో, సంభోగం, దాంపత్య జీవితంతో. ఇలా ఎన్నో కారణాలతో రావచ్చు. ఈ నొప్పి యుక్తవయస్సుల్లో నెలసరి సమస్యలు ప్రధాన కారణమైతే పెళ్లి, పిల్లలున్న మధ్యవస్కుల్లో చాలా వరకూ సంభోగంతో, ఎండోమెట్రియోసిస్, పెల్విక్ ఇన్‌ఫెక్షన్, లేదా కాన్పు సమయంలో జరిగిన గాయాల కారణంగా కూడా నొప్పి రావచ్చు.

## అన్నీ నార్మల్... కానీ నొప్పి :

ఎంతో మంది స్త్రీలు దీర్ఘకాలంగా పొత్తికడుపులో నొప్పితో బాధపడుతుంటారు. ఎన్నో పరీక్షలు పూర్తవుతాయి.. కానీ నిర్దిష్టమైన కారణమేదీ కనబడదు. వైద్యులు స్పష్టమైన కారణమేదీ లేదని చెబుతు న్నా వాళ్లకు మాత్రం నొప్పి వేదిస్తూనే ఉంటుంది. దీంతో ఏంచేయాలో తెలియక తీవ్ర వేదన, క్రమేపీ కుటుంబ జీవితం... దాంపత్య జీవితం అన్నీ ప్రభావితమవటం వంటివీ మొదలవుతాయి. చివరికి ఏంచేయాలో పాలుపోని అయోమయ స్థితిలో పడిపోవచ్చు. ఇటువంటి వారి విషయంలో పరీక్షల్లో అంతా నార్మల్ గానే ఉంది కాబట్టి నొప్పి లేదని కాదు. ఆ నొప్పి కేవలం మానసికం అని వదిలెయ్యటానికి లేదు. వారికి నొప్పి ఉన్న మాట వాస్తవం అని గుర్తించటం దానికి పరిష్కారమార్గాన్ని అన్వేషించడం అవసరం. అయితే అన్నిసార్లూ నొప్పికి ఖచ్చితమైన కారణాలు గుర్తించడం సాధ్యం కాకపోవచ్చు.

## కారణాలు :

గర్భిణీగా ఉన్నప్పుడు అబార్షన్ కావడం, గర్భాశయంలో కాకుండా అండవాహికలలో గర్భం ఏర్పడి దానికదే చెదిరిపోవడం, బహిష్టు క్రమానికి సంబంధించి, గర్భాశయ కారణాలు, అండాశయ కారణాలు, పెల్విక్ ఇన్‌ఫ్లమేటరీ డిసీజ్.

## పరీక్షలు :

వ్యాధిని నిర్ధారించే పరీక్షలతోపాటుగా సాధారణ వైద్య పరీక్షలైన హిమోగ్లోబిన్, కంప్లీట్ బ్లడ్ పిక్చర్ కూడా చేయాల్సి ఉంటుంది. అలాగే యూరిన్ ఎగ్జామినేషన్, యూరిన్ కల్చర్ అవసరమవుతాయి. ఎక్స్‌రే, అల్ట్రాసౌండ్ స్కానింగ్ మొదలైన పరీక్షలు అవసరమవుతాయి. చాలా వరకూ పొత్తికడుపులో కలిగే నొప్పికి కారణమయ్యే వ్యాధులు సత్వరమే చికిత్స చేయాల్సినవై ఉంటాయి. వాటిలో సుమారు 50 శాతం రోగులకు శస్త్రచికిత్సలు అవసరం కావచ్చు. మిగిలిన వ్యాధుల్లో లక్షణాలను బట్టి చికిత్స చేయాల్సి ఉంటుంది.

## వ్యాధి రాకుండా :

పెల్విక్ ఇన్‌ఫ్లమేటరీ డిసీజ్, పర్సనల్ హైజిన్ పాటిస్తూ ఉండాలి. అండాశయంలో కంతులకు విటమిన్లతో కూడిన పౌష్టికాహారం తీసుకోవాలి. నెలసరి నిలిచిపోయిన వారిలో ఈస్ట్రోజన్ హార్మోన్ల లోపం కారణంగా యోని పొడిబారటం, సంకోచించటం (ఎట్రోఫిక్ వజైనా) వంటి సమస్యల వల్ల సంభోగ సమయంలో నొప్పి ఉంటుంది. అలాగే హార్మోన్ లోపం వల్ల మూత్రనాళ ఇన్ఫెక్షన్లు పెరిగి వాటివల్ల నొప్పి రావచ్చు. కాబట్టి ఈ వయ సులో సంభోగం వంటి వాటి గురించి చెబితే వైద్యులు ఎలా అర్ధం చేసుకుం టారోనన్న భయాలు పెట్టుకుని మౌనంగా ఉండిపోవాల్సిన పని లేదు. ఆయుర్దాయం, జీవనప్రమాణా లు గణనీయంగా పెరుగుతున్న ఈ రోజుల్లో ఈ వయసులో దాంపత్య జీవితంలో ఇవేమీ అసహజం కాదు. వీటి గురించి నిస్సంకోచంగా డాక్టర్ల తో చర్చించటం అవసరం. వీటికి చికిత్స చాలా తేలిక కూడా.

ఏది ఏమైనా ఎటువంటి నొప్పినైనా నిర్లక్ష్యం చేయకుండా త్వరగా డాక్టరును సంప్రదిస్తే తగిన చికిత్స అందిస్తారు.

# 'ధ్యానం' మెదడు వికాసానికి చక్కటి ప్రక్రియ

మొదటి పేజీ తరువాయి...

సంపత్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా జరుగుతున్న ఈ అంతర్జాతీయ సదస్సుకు నారాయణ హాస్పిటల్ వేదిక కావడం విశేషమన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధ్యానము ఎలా చెయ్యాలి, ఎంత సమయం చేయాలి, ధ్యానము చేయునపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అలాగే ధ్యానము వలన మెదడు మాత్రమే కాకుండా శరీరంలో కండరాలు, శరీరము తోపాటు ఇతర భాగాలు ఎలా పని చేస్తాయో కూడా వివరించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిధిగా శ్రీవెంకటేశ్వర యూనివర్శిటీ (తిరుపతి) నుండి విచ్చేసిన డా॥ భాస్కర్ గారు మాట్లాడుతూ మహర్షి వేదిక్ ప్రపంచ వ్యాప్తంగా ధ్యానము యొక్క విశిష్టతను తెలియజేసేందుకు కృషి చేయడం అభినందనీయం అన్నారు. ఒక యజ్ఞంలా సాగుతున్న ఈ కార్యక్రమానికి నారాయణ న్యూరో సైన్సస్ చొరవ తీసుకోవడాన్ని ప్రశంసించారు.



ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన నారాయణ గ్రూప్ కోఆర్డినేటర్ డా॥ సర్వేపల్లి విజయకుమార్ గారు మాట్లాడుతూ వైద్యుల ద్వారా ధ్యానము యొక్క విశిష్టతను రోగులకు చేరవేయడం వలన ఈ కార్యక్రమం మరింత విజయవంతం అవుతుందనే లక్ష్యంతోనే ఈ సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో నారాయణ మెడికల్ డైరెక్టర్ డా॥ గంగపట్నం సుబ్రమణ్యం గారు, నారాయణ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ జి. వీరనాగిరెడ్డి గారు, సీఈవో డా॥ చెన్నారెడ్డి విజయమోహన్‌రెడ్డి గారు, నారాయణ యోగా నేచురోపతి చీఫ్ డా॥ వుంగరాల సత్యానంద్ గారు, ప్రొఫెసర్ రామమోహన్, నారాయణ వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

# మెదడులోని కణితి తొలగింపు...



## మరో ముందడుగు వేసిన న్యూరో విభాగం వైద్యులు

- మెదడులోని 1200 గ్రాముల కణిత తొలగింపు.
- కూసా మరియు న్యూరో న్యావిగేషన్ పరికరాల ప్రత్యేకత.
- అరుదైన న్యూరో శస్త్రచికిత్సలలో ఇదొక మైలు రాయి.

నారాయణ హాస్పిటల్స్, నెల్లూరు లోని న్యూరోసర్జరీ విభాగం వైద్యులు 1200 గ్రాముల బరువున్న కణితిని సురక్షితంగా తొలగించే అరుదైన శస్త్రచికత్స



విజయవంతంగా నిర్వహించి మరో మైలురాయిని అధిగమించారు.

నెల్లూరు జిల్లా, కావలి లోని బి.సి కాలనీకి చెందిన వెంకటసుబ్బమ్మ(65) అనే మహిళ చాలా రోజులుగా మెదడులోని కణితి కారణంగా మూతి వంకరగాపోయి (Facial Palsy) తరచూ ఫిట్స్ రావడం వల్ల చాలా ఇబ్బందులతో బాధపడుతుండేది. నెల్లూరు మరియు ఇతర పట్టణాల్లోని అనేక మంది వైద్యులను సంప్రదించగా ఇది చాలా ఖరీదైన శస్త్రచికిత్స అని, శస్త్రచికత్స వలన ప్రాణాపాయం కూడా జరగవచ్చునని చెప్పగా ఆమె తన సన్నిహితుల సలహాతో నారాయణ హాస్పిటల్, న్యూరోసర్జరీ విభాగం వైద్యులు డా॥ జి. విద్యాసాగర్ గారిని సంప్రదించింది. గత రెండు నెలలుగా ఫిట్స్ రావడం ఎక్కువ అయ్యిందని చాలా ఇబ్బందిగా ఉందని తెలిపింది. డాక్టరు ఆమెకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి మెదడులోని కణితిని తొలగించాలని నిర్ణయించారు. ఇలాంటి క్లిష్టమైన శస్త్రచికిత్స నిర్వహించడానికి అత్యాధునిక పరికరాలు అవసరమని అవి నారాయణ హాస్పిటల్‌లో అందుబాటులో ఉన్నందున ఈ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించగలిగామని, ఆపరేషన్ అనంతరం పేషంట్ చాలా ఆరోగ్యంగా ఉందని మూతి వంకర సరిపోయి మామూలుగా అయిందని, ఫిట్స్ రావడం పూర్తిగా తగ్గిపోయిందని డా॥ జి. విద్యాసాగర్ తెలిపారు.

చాలా ఖర్చుతో కూడుకున్న ఇలాంటి శస్త్రచికిత్సను అత్యాధునిక కూసా మరియు న్యూరోనావిగేషన్ పరికరాల సహాయంతో పేషంట్‌కు ఒక్కరూపాయి కూడా ఖర్చులేకుండా డా॥ ఎన్.టి.ఆర్ వైద్య సేవా పథకం ద్వారా ఉచితంగా నిర్వహించామని నారాయణ హాస్పిటల్ ఇన్‌ఛార్జి మెడికల్ సూపరింటెండెంట్ డా॥ శ్రీరామ్‌సతీష్ గారు తెలిపారు.

ఇలాంటి అరుదైన శస్త్రచికిత్సలు అందరికీ అందుబాటులో ఉండాలని హాస్పిటల్ యాజమాన్యం సహకారంతో డా॥ ఎన్.టి.ఆర్ వైద్య సేవా పథకంలో



పూర్తిగా ఉచితంగా నిర్వహిస్తామని, నెల్లూరు మరియు పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని హాస్పిటల్ సీఈవో డా॥ సి. విజయమోహన్ రెడ్డి గారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏజీఎం భాస్కర్‌రెడ్డి, మార్కెటింగ్ హెడ్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పాడైన అన్నవాహిక తొలగింపు
## పెద్ద ప్రేగుతోనే కృత్రిమ వాహిక ఏర్పాటు



నెల్లూరు నగరానికి చెందిన 23 సంవత్సరముల మహిళ "హార్పిక్" త్రాగి అపస్మారక స్థితిలో ఉన్నప్పుడు హాస్పిటల్‌కు తీసుకురావడం జరిగింది. నిపుణులైన వైద్య బృందం సరైన సమయంలో స్పందించి వెంటనే ఆమెకు వైద్యం అందించడం వలన ఆ మహిళకు ప్రాణాపాయం తప్పింది. కానీ విషం ప్రభావం వలన అన్నవాహిక పూర్తిగా చెడిపోయి నోటిద్వారా ఆహారం తీసుకునే పరిస్థితి లేకుండా పోయింది. వీరికి వెంటనే ఆపరేషన్ చేయడం కృత్రిమంగా ఎలాంటి ప్రత్యామ్నాయ చికిత్స చేయడం వీలు కాదు కాబట్టి ఒక ఫుడ్ పైప్‌ను అమరుస్తారు. ఆరునెలలు గడిచిన తరువాత మళ్లీ అన్నవాహిక, కడుపు పరీక్షించగా మెడలో మరియు కడుపులో అడ్డంకులు ఉన్నట్లు గుర్తించారు. దీనికి చేసే శస్రత్తచికిత్స చాలా అరుదైనదని, పూర్తిగా పాడయిపోయిన అన్నవాహికను మొత్తం తొలగించి, పెద్ద పేగును 50 సెం.మీ మేర కత్తిరించి స్టెరనమ్ వెనక వైపు నుండి అన్నవాహికలా అమర్చి మెడ భాగం నుండి కడుపు భాగం వరకు అతికించారు. కత్తిరించిన పెద్దపేగును కూడా మరలా యదావిధిగా అమర్చారు. ఇప్పుడు ఆ మహిళ ఆరోగ్యంగా ఉండి నోటి ద్వారా ఆహారం తీసుకుంటుందని ఈ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించిన సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజి ప్రొఫెసర్ మరియు విభాగాధిపతి డా॥ తిరునావుక్కరసు గారు తెలిపారు.

ఇలాంటి అరుదైన మరియు క్లిష్టమైన శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించాలంటే తగిన పరికరాలు, టెక్నాలజీ అందుబాటులో ఉండటమే కాకుండా అనుభవజ్ఞులైన డాక్టర్ల బృందం చాలా అవసరమని, అలాంటి అపార అనుభవం గడించిన సీనియర్ డాక్టర్లు నారాయణ హాస్పిటల్ లో అన్నివేళల అందుబాటులో ఉంటారని, చాలా ఖర్చుతో కూడుకున్న ఇలాంటి పెద్ద ఆపరేష



న్లు అందరికి అందుబాటులో ఉంచడం వలన చాలా మందికి మెరుగైన మరియు నాణ్యమైన వైద్యసేవలు అందించేందుకు వీలౌతుందని హాస్పిటల్ ఇన్‌ఛార్జి మెడికల్ సూపరింటెండెంట్ డా॥ శ్రీరామ్ సతీష్, హాస్పిటల్ సీఈవో డా॥ విజయమోహన్ రెడ్డిలు సంయుక్తంగా తెలిపారు.

అపదలలో ఎలాంటి వైద్య సేవలకైనా నిరంతరం అందుబాటులో ఉంటామని పూర్తి వివరాలకు 7331168830 నంబరును సంప్రదించగలరని హాస్పిటల్ ఏజీఎం భాస్కర్‌రెడ్డి మరియు మార్కెటింగ్ హెడ్ కె. సత్యనారాయణ గార్లు తెలిపారు.

# బాల దంత సురక్ష ద్వారా ఉచిత చెకప్ మరియు పేస్ట్ & బ్రష్ పంపిణీ

ఇండియన్ డెంటల్ అసోసియేషన్ (IDA), ఇది భారతీయ దంత వైద్యుల ద్వారా ఏర్పాటుచేసిన సంస్థ, ఈ సంస్థ ద్వారా నోటి ఆరోగ్యం అవగాహన శిబిరాలు మరియు నోటి దంత చెకప్‌లు దేశవ్యాప్తంగా జరిపించబడుతాయి.

ఇండియన్ డెంటల్ అసోసియేషన్ ద్వారా ప్రతి సంవత్సరము నోటి క్యాన్సర్ చెకప్ మరియు అవగాహన కార్యక్రమములను దేశంలోని ప్రతి ఊర్లో జరుపుతారు. ఈ సంస్థ మరియు ఆంధ్రప్రదేశ్‌లోని కోల్గేట్ కంపెనీ శాఖతో చేయి కలిపి ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్‌మెంట్‌తో ఒప్పందం చేసుకుని "బాల దంత సురక్ష" అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. దీని వలన మొత్తం రాష్ట్రంలో వున్న అన్ని మున్సిపల్ స్కూల్స్‌లోని పిల్లలకు నోటి ఆరోగ్యం, మంచి ఆహారపు అలవాట్లు, సరైన పళ్ళు తోముకునే విధానం గురించి అవగాహన కల్గించడమేగాక, ఉచితంగా నోటి పంటి చెకప్‌లు నిర్వహిస్తారు. అంతే కాకుండా కోల్గేట్ కంపెనీ వారి సహకారంతో ఇండియన్ డెంటల్ అసోసియేషన్ వారు టూత్‌పేస్ట్, టూత్ బ్రష్‌లను ఉచితంగా పంపిణీ చేస్తారు.

భారతదేశ దంత వైద్య సంఘం ద్వారా ఈ సంవత్సరం నెల్లూరులో 38వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డెంటల్ కాన్ఫెరెన్స్ గత డిశెంబర్ 15వ తేది నుంచి 17వ తేది వరకు జరిగింది. ఈ సదస్సును ఇండియన్ డెంటల్ అసోసియేషన్ నెల్లూరు శాఖ సెక్రెటరీ డా॥ ఎన్. కన్నన్, ప్రెసి డెంట్ డా॥ నారాయణ రెడ్డి, ఆర్గనై జింగ్ ఛైర్మన్ డా॥ కెప్టెన్ ఆదిశేషయ్య, ఆర్గనైజింగ్ సెక్రెటరీ డా॥ పి. శ్రీనివాసరావు, నారాయణ దంత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా॥ అజయ్ రెజినాల్డ్, ఇండియన్ డెంటల్ అసోసి యేషన్ ఆంధ్రప్రదేశ్ శాఖ సెక్రెటరీ డా॥ అజయ్ బెనర్జీ మరియు ప్రెసి డెంట్ డా॥ శ్రీధర్‌బాబు లు ముఖ్యభూమిక పోషించారు.

ఈ సదస్సులో రాష్ట్ర నలుమూలల నుండి సుమారు 800 మంది డెంటిస్టులు డెలిగేట్స్‌గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిశెంబర్ 15వ తేదిన నారాయణ దంత వైద్య కళాశాల ప్రాంగణంలో ప్రీకాన్ఫెరెన్స్ కార్యక్రమం జరిగింది. ఇందులో దంత వైద్యులకు దంత వైద్యమునకు సంబంధించిన అధునాతన విధానాల గురించి శిక్షణ ఇవ్వడం జరిగింది. దీనికి అంతర్జాతీయంగా ఖ్యాతిగాంచిన వక్తలు ధైవాన్ కు చెందిన ప్రొఫెసర్ క్రిస్బెన్, కేరళకు చెందిన ప్రొఫెసర్ వినోద్ కృష్ణన్, చెన్నైకు చెందిన ప్రొఫెసర్ అరుణ్ మరియు ప్రొఫెసర్ గోపికృష్ణ గార్లు శిక్షణ ఇచ్చారు.

నెల్లూరు జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ ఎ. అహ్మద్ ఇంతియాజ్ IAS గారు డిశెంబర్ 16వ తేది ఉదయం 10 గంటలకు ఈ సదస్సును ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ మరియు జాతీయ ఖ్యాతిగాంచిన వక్తలు తమ అనుభవాలను తెలిపారు. యావత్ ఆంధ్రప్రదేశ్ నుంచి విచ్చేసిన ప్రముఖ దంత వైద్యులు దంత వైద్యానికి సంబంధించిన పరిశోధనా పత్రాలపై చర్చించడం జరిగింది.

# "మాతృత్వం"పై సడలని మమకారం

మొదటి పేజీ తరువాయి...

సిజేరియన్ ఆపరేషన్ ద్వారా ముగ్గురు బిడ్డలకు జన్మను ప్రసాదించారు. అయితే ముగ్గురు బిడ్డలు కూడా తక్కువ బరువుతో 1.6, 1.7, 1.9 కేజీల బరువుతో జన్మించారు. ఆ ముగ్గు రు బిడ్డలను కూడా చిన్నపిల్లల అత్యవసర వైద్య నిపుణుని పర్యవేక్షణలో ఉంచి, పసి బిడ్డల ఆరోగ్యం సాధారణ స్థితికి వచ్చాక తల్లీబిడ్డలను హాస్పిటల్ నుంచి డిశ్చార్జి చేయడం జరిగింది. కానీ ఇలాంటి బిడ్డలకు సుమారు 2 సంవత్సరముల వయస్సు వచ్చే వరకు అనేక ఆరోగ్య సమస్యలు అనగా పుట్టుకతో వచ్చే వ్యాధులు మరియు ఎదుగుదల సరిగా లేకపోవడం జరుగుతుంది. అందుకోసం బిడ్డలకు రెండు సంవత్సరముల వయస్సు వచ్చే వరకూ క్రమం తప్పకుండా డా॥ హైమావతి గారు చిన్నపిల్లల వైద్యుల పర్యవేక్షణలో ఉంచి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా చేశారు.

ఇంతటి క్లిష్టమైన కాన్పు ప్రపంచంలోనే చాలా అరుదైన, అద్భుతమైనదిగా చెప్పవచ్చునని, అందువలనే ఇది ప్రపంచ జర్నల్స్‌లో ప్రచురితమైనదని, ఈ సందర్భంగా డాక్టర్ కలికి హైమావతి గారిని వారి బృందాన్ని నారాయణ హాస్పిటల్ యాజమాన్యం మరియు హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా॥ శ్రీరామ్‌సతీష్ గారు ప్రత్యేకంగా అభినందించారు.

# వైద్య ఆచార్య



| | | |
|---|---|---|
| పేరు | : | డా॥ వి. కృష్ణచైతన్య |
| స్వస్థలం | : | కావలి, నెల్లూరు జిల్లా |
| ఎంబీబీఎస్ | : | శ్రీదేవరాజ్ అర్స్ మెడికల్ కాలేజి, కోలార్, కర్ణాటక (2000-2006) |
| ఎం.ఎస్ | : | కామినేని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, నార్కెట్‌పల్లి, నల్గొండ, (2007-2010) |
| అనుభవం | : | అసిస్టెంట్ ప్రొఫెసరగా, అసోసియేట్ ప్రొఫెసర్‌గా, ప్రొఫెసర్ గా మొత్తం 8 సంవత్సరములు. |
| ప్రస్తుతం | : | నారాయణ మెడికల్ కాలేజి హాస్పిటల్ లోని చెవి, ముక్కు మరియు గొంతు వ్యాధుల చికిత్సా విభాగం నందు ప్రొఫెసర్ గా. |
| ఎగ్జామినర్ | : | ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర లోని వివిధ విశ్వవిద్యాలయాలు |
| సమర్పణ | : | 3 అంతర్జాతీయ పబ్లికేషన్స్, 11 జాతీయ పబ్లికేషన్స్ |
| సభ్యత్వం | : | IMA లో జీవితకాల సభ్యులు<br>AOIAP లో జీవితకాల సభ్యులు |
| నినాదం | : | "అందరూ బాగుండాలి - అందరికీ ఆరోగ్యం" |




స్పెషలిస్ట్ డాక్టర్ల కేరాఫ్ అడ్రస్!
అన్నిరకాల వైద్య పరీక్షలకు వన్ & ఓన్లీ డెస్టినేషన్ !!
ఇప్పుడు నెల్లూరు పొగతోటలో...
నారాయణ ఎమర్జెన్సీ కేర్
7288889696

నారాయణ స్పెషాలిటి క్లినిక్స్ & డయాగ్నోస్టిక్ సెంటర్

• అన్ని స్పెషాలిటీ మరియు సూపర్ స్పెషాలిటీ విభాగాలలో అగ్రశ్రేణి డాక్టర్లచే వైద్యసేవలు
• అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తీర్చిదిద్దబడిన ల్యాబొరేటరీ • ఇంటివద్దకే నర్సింగ్ కేర్, శాంపిల్ కలెక్షన్ మరియు మెడిసిన్ డెలివరీ
• అన్ని వేళలా అందుబాటులో ఎమర్జెన్సీ కేర్ • 24 గంటలు ఫార్మసీ సేవలు • ప్రివెంటివ్ హెల్త్‌కేర్ చెకప్ ప్యాకేజెస్

Day Clinics (9 am to 6 pm)





నారాయణ
స్పెషాలిటి క్లినిక్స్ & డయాగ్నోస్టిక్ సెంటర్
16-2-227, గాంధీనగర్, సండే మార్కెట్ దగ్గర, పొగతోట, నెల్లూరు.
ఫోన్ : 0861-2358999, 2358912, 7288889689



ఎంతో మంది నవమాసాల తల్లులు...
అప్పుడే గర్భం దాల్చిన అమ్మలు...
మొదటిసారి తల్లి అయిన అమ్మాయిలు...
ఆరోగ్యవంతమైన బోసినవ్వులు పూయిస్తు చిన్నారులు...

నారాయణ మాతృసేవా పథకం
అమ్మతనానికి కమ్మనైన పథకం

అందరి ఇంటి ఆనందాలమూట, అందరినోట ఒకే మాట...

పూర్తి వివరములకు సంప్రదించండి
Cell : 9490166055


ఆదునిక పద్ధతిలో, అనుభవజ్ఞులైన వైద్యులు, వివిధ విభాగాలలో పలు సమస్యలకు అంకితభావంతో అందించే నర్సింగ్ సేవలు... ఇవే వ్యాధిగ్రస్తుని సత్వరం కోలుకునేలా చేస్తున్నాయి... నారాయణ హాస్పిటల్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాయి...

## నారాయణ వైద్యశాలలోని విభాగాలు

NAC వారిచే ప్రతిష్టాత్మక గుర్తింపు పొందిన హాస్పిటల్



పడకలు : 1,440 ప్రత్యేక విభాగాలు : 25
ఇంటెన్సివ్‌కేర్ పడకలు : 200 ఆపరేషన్ థియేటర్లు : 23
బ్లడ్ బ్యాంకు, 24 గంటల ఎమర్జెన్సీ,
ఐసీయూ ఆన్ వీల్స్ అంబులెన్స్, స్పెషల్, డీలక్స్ రూములు

NABL వారి ప్రమాణాలు పాటిస్తూ వారి ఆమోదం పొందిన లాబొరేటరీలు

దేశంలోనే ప్రఖ్యాతి గాంచిన క్యాష్‌లెస్ ఇన్సూరెన్స్ సదుపాయాలు

### స్పెషాలిటీ విభాగాలు

- సాధారణ వ్యాధులు
- శస్త్ర చికిత్సలు
- కీళ్ళు, ఎముకల చికిత్స
- అత్యవసర చికిత్స
- కాన్పులు మరియు గర్భకోశవ్యాధులు
- చిన్నపిల్లల వ్యాధులు
- కంటి వ్యాధులు
- శ్వాసకోశవ్యాధులు
- చెవి, ముక్కు గొంతు వ్యాధులు
- చర్మవ్యాధులు
- మానసిక వ్యాధులు
- దంత వ్యాధులు
- రేడియాలజి
- అనస్థీషియా

### సూపర్ స్పెషాలిటీ విభాగాలు

- గుండె సంబంధిత వ్యాధులు
- గుండె శస్త్రచికిత్సలు
- మెదడు నరాల చికిత్సలు
- మెదడు, వెన్నుముక శస్త్రచికిత్సలు
- కిడ్నీ వ్యాధులు
- మూత్రనాళాలు, మూత్రకోశ శస్త్రచికిత్స
- ఎండో క్రైనాలజి
- ఉదరకోశ వ్యాధులు
- ఉదరకోశ శస్త్రచికిత్సలు
- ప్లాస్టిక్ సర్జరి
- నియోనెటాలజి

సంప్రదించవలసిన అధికారులు

డా॥ జి. సుబ్రహ్మణ్యం (డైరెక్టర్)
డా॥ ఎస్. విజయ్ కుమార్ (కో-ఆర్డినేటర్)
డా॥ విజయమోహన్ రెడ్డి చెన్నా రెడ్డి (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)
డా॥ శ్రీరామ్ సతీష్ (ఇన్‌చార్జి మెడికల్ సూపరింటెండెంట్)
డా॥ డి. రామ్మోహన్ (అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్)
సి. హెచ్. భాస్కర్ రెడ్డి (ఎ.జి.ఎం)